




జాతీయ తెలుగు దినపత్రిక

# తెహెల్కా

ప్రతి వార్త సంచలనం








హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 101 సోమవారం ,18 మే, 2026 పేజీలు : 8 వెల : 2/-


# తెలంగాణ హైకోర్టు సీజే కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన రేవంత్ రెడ్డి

-ఢిల్లీలో తెలంగాణ హైకోర్టు సీజే అపరేష్ కుమార్ సింగ్ కుమారుడి వివాహ వేడుక
-నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం



తెహెల్కా న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో పర్యటించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకే సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సాయంత్రం జరిగిన రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

# బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు



-పోక్సో కేసులో బండి భగీరథ్ అరెస్ట్
-ఇప్పటికే సరెండర్ అయ్యాడన్న కిషన్ రెడ్డి
-ఇక చర్చించాల్సిన అవసరం లేదని వెల్లడి
-రాష్ట్ర పోలీసులే చూసుకుంటారని స్పష్టీకరణ

తెహెల్కా న్యూస్: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. → 2లో

# ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

-తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక
-మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు
-45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం



తెహెల్కా న్యూస్: ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలనివాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ 2

## మంచు మనోజ్, మౌనిక దంపతుల కొత్త ప్రయాణం

# "ఐక్య"కు శ్రీకారం



-సేవా రంగంలోకి అడుగుపెట్టిన టాలీవుడ్ నటుడు మంచు మనోజ్, భూమా మౌనిక
-"ఐక్య... ధైర్య సేన సమితి" పేరుతో కొత్త సంస్థకు శ్రీకారం
-రక్తదానం, అత్యవసర సహాయం వంటి కార్యక్రమాల ద్వారా సేవ చేస్తామన్న మనోజ్
-ఇది రాజకీయాలకు అతీతమైన సంస్థ అని స్పష్టీకరణ
-భార్య మౌనిక ఆలోచనతోనే ఈ సంస్థను ప్రారంభించినట్లు వెల్లడి

తెహెల్కా న్యూస్: టాలీవుడ్ నటుడు మంచు మనోజ్, ఆయన భార్య భూమా మౌనిక రెడ్డి సామాజిక సేవా రంగంలోకి అడుగుపెట్టారు. తమ పుట్టినరోజుల వేడుకలకు ముందుగా సామాజిక సేవతో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్న -2లో

# యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది..

-ప్రేమను నిరాకరించిందని జడ్చర్లలో యువతిని దారుణంగా హత్య చేసిన యువకుడు
-నిందితుడిని పట్టుకుని తీవ్రంగా కొట్టిన స్థానికులు, బంధువులు
-ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిందితుడూ మృతి
-యువతికి వేరే వ్యక్తితో నిశ్చితార్థం కావడమే కారణమని ఆరోపణలు

తెహెల్కా న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది ప్రజల దాడిలో హతమయ్యాడు. ప్రేమను నిరాకరించిందన్న కక్షతో ఓ యువతిని దారుణంగా హత్య చేసిన యువకుడు, ఆ తర్వాత స్థానికుల

# బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం

●పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్ ●ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు ●నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ ●బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



తెహెల్కా న్యూస్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో 2లో

# విచారణలో బండి భగీరథ్ తన నేరాన్ని అంగీకరించాడు



బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు
బాలికపై లైంగికదాడి ఆరోపణలతో పోక్సో చట్టం కింద కేసు
విచారణలో నేరం అంగీకరించాడని వెల్లడించిన పోలీసులు
14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు

తెహెల్కా న్యూస్: బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ విచారణలో తన నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక ప్రకటన విడుదల చేశారు.బాధితురాలైన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8న సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం, ఇతర సాక్షులను విచారించిన తర్వాత, ఈ కేసుకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 64 (2) (ఎ) తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5 (1), 6లను జోడించినట్లు వివరించారు. → 2లో

# ఐపీఎస్ అధికారి భార్య హత్యకేసు..

-నేపాల్‌కు పారిపోయిన కల్పన, ఆమె ప్రియుడు! -విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి -ప్రియుడి ప్లాన్‌ను పక్కాగా అమలు చేసిన పనిమనిషి కల్పన-కల్పనతోపాటు సూత్రధారి వికాస్ కూడా నేపాల్‌కు పరార్ 2

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

-యూనిట్-3లో ఎగసిపడిన మంటలు
-యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం
-టర్బైన్ వద్ద చెలరేగిన మంటలు ఆయిల్ లీకేజీ వల్లే ప్రమాదమని ప్రాథమిక నిర్ధారణ
-ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు ఘటనపై అంతర్గత విచారణకు ఆదేశం



తెహెల్కా న్యూస్: నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న 2

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న తెలంగాణ జెన్‌కో ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి అంతర్గత విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

# యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది..

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది ప్రజల దాడిలో హతమయ్యాడు. ప్రేమను నిరాకరించిందన్న కక్షతో ఓ యువతిని దారుణంగా హత్య చేసిన యువకుడు, ఆ తర్వాత స్థానికుల దాడిలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ నేడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... జడ్చర్లలోని నిమ్మబావిగడ్డకు చెందిన వైష్ణవి (24) పోలేపల్లి సెజ్‌లోని ఓ పాఠశాలలో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తోంది. శనివారం సాయంత్రం విధులను ముగించుకుని ఇంటికి వెళుతుండగా, అదే ప్రాంతానికి చెందిన తేజ ఆమెను అడ్డగించాడు. తనను ప్రేమించాలని కొంతకాలంగా వేధిస్తున్న తేజ, వెంట తెచ్చుకున్న కత్తితో వైష్ణవిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. గొంతు, కడుపు భాగాల్లో పొడవడంతో ఆమె తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందింది. ఈ దారుణాన్ని కళ్లారా చూసిన వైష్ణవి కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. తేజను పట్టుకుని కాళ్లు, చేతులు కట్టేసి తీవ్రంగా కొట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, తీవ్ర గాయాలతో ఉన్న తేజను మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున అతడు మృతి చెందాడు. గత రెండేళ్లుగా తేజ తమ కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, ఆమె నిరాకరించడంతోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని వైష్ణవి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వైష్ణవికి వేరొకరితో నిశ్చితార్థం జరగడం కూడా తేజ కక్ష పెంచుకోవడానికి కారణమైందని చెబుతున్నారు. మరోవైపు, చనిపోయే ముందు తేజ... "వైష్ణవి నన్ను వాడుకుని డబ్బులు తీసుకుని మోసం చేసింది, అందుకే హత్య చేశాను" అని చెప్పినట్లుగా సమాచారం. ఈ ప్రేమ వ్యవహారం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకోవడంతో జడ్చర్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐపీఎస్ అధికారి భార్య హత్యకేసు..

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సంచలనం సృష్టించిన విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్‌రంజన్‌రే భార్య తనూజ హత్య కేసులో దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన పనిమనిషి కల్పన, ఆమె బాయ్‌ఫ్రెండ్, దోపిడీ సూత్రధారి అయిన వికాస్ నేపాల్‌కు పారిపోయినట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. మరోవైపు, ఈ ముఠాలోని సునీల్ అనే కీలక వ్యక్తిని ముంబైలో అదుపులోకి తీసుకున్నారు. అతడిని హైదరాబాద్‌కు తరలించి విచారిస్తున్నారు. పక్కా పథకంతో దోపిడీ పోలీసుల దర్యాప్తు ప్రకారం ఈ హత్య, దోపిడీ వెనుక పక్కా ప్రణాళిక ఉంది. నేపాల్‌కు చెందిన కల్పన, పుణెలో వికాస్‌తో పరిచయం పెంచుకుంది. 8 నెలల క్రితం హైదరాబాద్‌లోని వినయ్‌రంజన్‌రే ఇంట్లో పనికి కుదిరిన ఆమె యజమానుల నమ్మకాన్ని చూరగొంది. ఇదే అదునుగా వికాస్ దోపిడీకి పథకం వేశాడు. పుణె, ముంబై, బెంగళూరుల నుంచి 8 మంది నేపాలీ యువకులను హైదరాబాద్‌కు రప్పించాడు. ఒకరికొకరు పరిచయం లేని వీరంతా హైదరాబాద్ వచ్చాక ముఠాగా ఏర్పడి, ప్రశాసన్‌నగర్ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కాజీపేటలో ఆధారాలు ధ్వంసం దోపిడీ అనంతరం నిందితులంతా ఆటోలో నాంపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుని, తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో కాజీపేట వరకు ప్రయాణించారు. అక్కడ ఆధారాలు దొరక్కుండా తమ సెల్‌ఫోన్లను పగలగొట్టారు. దోచుకున్న సొత్తును పంచుకుని, పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు పలు రైళ్లు ఎక్కిదిగారు. ఆ తర్వాత తలోదిక్కుకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో, ముఠా సభ్యుడైన సునీల్ ముంబైలో తన భార్యతో కలిసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులకు చిక్కాడు. మరోవైపు, దోపిడీ విజయవంతమైందని తెలియగానే పుణెలో ఉన్న వికాస్ నేపాల్‌కు పారిపోయినట్లు సమాచారం. కల్పనతో పాటు మిగతా నిందితుల కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. సునీల్ విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రతిపైసా కేంద్రానిదే మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

# ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

# మంచు మనోజ్, మౌనిక దంపతుల కొత్త ప్రయాణం.. "ఐక్య"కు శ్రీకారం

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్, ఆయన భార్య భూమా మౌనిక రెడ్డి సామాజిక సేవా రంగంలోకి అడుగుపెట్టారు. తమ పుట్టినరోజుల వేడుకలకు ముందుగా సామాజిక సేవతో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్న ఈ దంపతులు 'ఐక్య... ధైర్య సేన సమితి' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. ఈ విషయాన్ని మంచు మనోజ్ స్వయంగా ప్రకటిస్తూ, సంస్థ లోగోను కూడా పంచుకున్నారు. ఈ సందర్భంగా మనోజ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "జీవితంలోని ఒడిదొడుకులు మాకు మానవత్వమే ముఖ్యమని నేర్పాయి. సేవ చేయాలనే స్ఫూర్తి ఈరోజు కొత్తగా మొదలైంది కాదు, అది ఎప్పుడూ మాతోనే ఉంది. ఇప్పుడు ఆ స్ఫూర్తికి ఒక పేరు పెట్టి, మాతో కలిసి నడిచేందుకు మరిన్ని హృదయాలను ఆహ్వానిస్తున్నాం" అని తెలిపారు. తన భార్య మౌనిక ఆలోచనతోనే ఈ సంస్థకు శ్రీకారం చుట్టినట్లు ఆయన భావోద్వేగంగా వెల్లడించారు. "ఐక్య అంటే ఐకమత్యం. మానవత్వం కోసం అందరూ ఏకం కావడం. భగవంతుడు మాకు ప్రసాదించిన దానిలో కొంత భాగాన్ని సేవ రూపంలో పంచుకోవాలనుకుంటున్నాం. రక్తదానం, అత్యవసర సహాయం వంటి కార్యక్రమాల ద్వారా అవసరమైన ప్రతిచోటా 'ఐక్య' అండగా నిలుస్తుంది" అని మనోజ్ వివరించారు. ఈ సంస్థకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని, మానవత్వంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరిదీ అని ఆయన స్పష్టం చేశారు. ఒక ఉన్నతమైన లక్ష్యం కోసం మనసులు కలిసినప్పుడు మార్పు మాత్రమే కాదు, కొత్త ఆశ కూడా పుడుతుందని ఆయన ఆకాంక్షించారు.

# బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

# విచారణలో బండి భగీరథ్ తన నేరాన్ని అంగీకరించాడు

బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ విచారణలో తన నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేశ్ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక ప్రకటన విడుదల చేశారు. బాధితురాలైన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8న సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం, ఇతర సాక్షులను విచారించిన తర్వాత, ఈ కేసుకు భారతీయ న్యాయ సంహిత (దీచూ) సెక్షన్ 64 (2) (ఎ) తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5 (1), 6లను జోడించినట్లు వివరించారు. కేసు దర్యాప్తును పర్యవేక్షించేందుకు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను నియమించారు. నిందితుడిని పట్టుకోవడం కోసం కరీంనగర్, ఢిల్లీతో పాటు అతడు తరచూ వెళ్లే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. అంతేకాకుండా, దర్యాప్తు అధికారి (×రా) లుక్ అవుట్ సర్క్యులర్ (గూజ) కూడా జారీ చేశారు. ఈ క్రమంలో, మంచాలలోని టెక్ పార్క్ సమీపంలో నిందితుడు ఉన్నాడన్న కచ్చితమైన సమాచారంతో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. మే 16న రాత్రి 8:15 గంటల సమయంలో నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (గూరా) భగీరథ్‌ను అదుపులోకి తీసుకుని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించింది. అక్కడ 'పంచ సాక్షుల' సమక్షంలో విచారించగా భగీరథ్ నేరం చేసినట్లు అంగీకరించాడని కమిషనర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య పరీక్షల అనంతరం అతడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కోర్టు అతడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే.

## ఎండమూరి లేఔట్ నూతన అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు.



హైదరాబాద్ తెహెల్కా న్యూస్ మే 17:

మహదేవపురం డివిజన్ ఎండమూరి లేఔట్‌లో నూతన అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటైంది. అసోసియేషన్ అధ్యక్షుడిగా సుమన్ రెడ్డి, చైర్మన్‌గా వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్‌గా మల్లేశం, కోశాధికారులుగా అకెళ్ళ శ్రీనివాస్, గోవింద్, వైస్ ప్రెసిడెంట్‌గా రవి సజన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా సలహాదారులుగా శివానంద్ మాడపాటి, వీరబాబు, అంజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చందు, రమేష్ రెడ్డి, కృష్ణ నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా భీమా రెడ్డి, రవి, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, మాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అసోసియేషన్ అధ్యక్షుడు మరియు జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ, కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్ లైట్ల సమస్యలను త్వరితగతిన ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## మంత్రి మల్లాడి కృష్ణారావుకు, ఘనంగా సత్కరించిన, భాస్కర్, సత్తిబాబు

(తెహెల్కా) యానాం న్యూస్ మే 17:



పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలోని యానాం నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన పుదుచ్చేరి ముఖ్య మంత్రి ఎన్. రంగస్వామి నేతృత్వం లోని ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రి గా బాధ్యతలు చేపట్టిన మల్లాడి కృష్ణారావుకు, తన సోదరుడు సత్తిబాబు, భాస్కరరావు, ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇదివరకు యానాం ప్రాంతానికి వరుసగా 25 సంవత్సరాలు ఎమ్మెల్యేగా సేవలందించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన మూడుసార్లు ఉత్తమ ఎమ్మెల్యే పురస్కారాన్ని కూడా అందుకున్నారని,2021 లో రాజకీయాలకు గుడ్‌బై చెప్పి దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత, ప్రజల అభిమానం కొరకు 2026లో మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఘన విజయం సాధించారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి మరియు సీజన్స్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..



హైదరాబాద్ : మే 17 :

బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి మరియు సీజన్స్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ విధమైన మెడికల్ క్యాంపు ల ద్వారా ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు అడప చంద్రమౌళిని మరియు సీజన్స్ హాస్పిటల్ వారిని ఆమె అభినందించారు. పేద ప్రజలకు మంచి ఆరోగ్య సేవలను చేరువ చేయాలని సంకల్పంతో ఈ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకురాలు కవిత పృథ్వీరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అడప జనార్ధన్, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



## పదవి కాలం ముగిసిన నేనే కార్పొరేటర్ అంటూ తిరుగుతున్న మాజీ, అందుకు సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది సిందం శ్రీకాంత్

-అధికార దుర్వినియోగానికి పరాకాష్ట ఆల్విన్ కాలనీ మున్సిపల్ సిబ్బంది.

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 16



గత ఫిబ్రవరి 10వ తేదీన జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిపోయింది. అయిన సరే నిబంధనలకు విరుద్ధంగా తనే ఇంకా కార్పొరేటర్ పదవిలో ఉన్నట్టు హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నార్నె శ్రీనివాస్ వ్యవహరిస్తున్నాడని, డివిజన్ ప్రాంతంలో తిరుగుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు భూకాయిస్తూ, ఫోటోలకు ఫోజులిస్తూ డివిజన్ ప్రజలని మభ్యపెట్టే ప్రయత్నం చూస్తున్నాడు అని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ గారు ప్రెస్ మీట్ సందర్భంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ కి మున్సిపల్ అధికారులు కొందరు వత్తాసు పలుకుతూ ఉన్నారని, బాధ్యత కలిగిన కార్పొరేషన్ ఉద్యోగాలు ఇంజనీరింగ్ విభాగం మరియు శానిటేషన్ విభాగం డి.ఈ లు మౌనిక, శంకర్ గణేష్ మరియు కొందరు మున్సిపల్ సిబ్బంది అయినా ఆయనతోపాటు పర్యటనలు చేయడం కరెక్ట్ కాదని, ఇది ముమ్మాటికి అధికార దుర్వినియోగం మరియు ప్రోటోకాల్ ఉల్లంఘన అని ఆయన విమర్శించారు. పదవి కాలం ముగిసిపోయిన కార్పొరేటర్ తో తిరుగుతున్న ఆల్విన్ కాలనీ సర్కిల్ మున్సిపల్ ఉద్యోగులు ఏ ప్రోటోకాల్ ప్రకారం పదవి కోల్పోయిన మాజీ కార్పొరేటర్ తో తిరుగుతున్నారో చెప్పాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా మున్సిపల్ సిబ్బంది కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి పద్ధతులు మానుకోవాలని లేకపోతే, ప్రోటోకాల్ ఉల్లంఘన విషయాల పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుంది అని ఇలాంటి భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలి అని ఆయన హెచ్చరించారు.

## 19,20 వ వార్డు ప్రజల నీటి వసతి సౌకర్యార్థం,నూతన బోరు

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:





భువనగిరి శాసనసభ్యులుకుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేర కు భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ సహకారంతో 19,20 వ వార్డు ప్రజ ల నీటి వసతి సౌకర్యార్థం20 వవా ర్డు ఆజాద్ రోడ్ లో నూతన బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్,వార్డు కౌన్సిలర్లు బండారి స్వర్ణ లత,పచ్చల జగన్మోహన్,మాజీ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ కృష్ణయా దవ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు స య్యద్ ముల్తానీషా,టెంపుల్ చైర్మ న్ చాగంటి సురేష్,మున్సిపల్ సి బ్బంది మరియు స్థానికులు పాల్గొ నడం జరిగింది. మా అవార్డు ప్రజల తరపున ప్రత్యే క ధన్యవాదాలు ఎమ్మెల్యేకిమున్సి పల్ చైర్మన్,కమిషనర్ ఐజు కిధన్య వాదాలు తెలియజేస్తున్నాము.

## ఆడపిల్లలకు ప్రోత్సాహం... తల్లులకు 11 వేల సహాయం-సర్పంచ్ వినోద్ రాథోడ్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే17 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తన మాటను నిలబెట్టుకున్నారు.ఎన్నికల సమయంలో ఆడపిల్ల పుడితే 11,000 ఆర్థిక సహాయం అందజేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం,గ్రామంలోని ఇద్దరు మహిళలకు తలా 11,000 చొప్పున నగదు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ వినోద్ రాథోడ్‌ను అభినందిస్తూ,ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడం ఆదర్శమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ రాథోడ్‌తో పాటు వార్డు సభ్యులు శ్రీను, బాబు లాల్, సేవ్య, గ్రామ నాయకులు రెడ్యా నాయక్, రవి, సురేష్, భాస్కర్, మోహన్, నర్సింహా, వెంకటేష్, శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక పెయింటర్స్ యూని యన్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోపే శివకుమార్ ఎన్నిక

యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:





శ్రీ వినాయక పెయింటర్స్ యూని యన్ అసోసియేషన్ సమావేశం లో సంఘ సభ్యుల ఏకగ్రీవ నిర్ణ యంతో గోపే శివకుమార్ ని నూ తన అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షు డు గోపే శివకుమార్ మాట్లాడు తూ...భువనగిరి పట్టణంలోని పెయిం టింగ్ షాప్ యజమానులు స్థానిక పెయింటర్లకు ప్రాధాన్యత ఇవ్వాల ని కోరారు.ఇతర రాష్ట్రాల వారికి పనులు అప్పగించకుండాముందు గా భువనగిరి పట్టణానికి చెందిన స్థానిక కార్మికులకు అవకాశాలు క ల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్మికుల ఉపాధి పరిరక్షణ,వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం సంఘం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.అలాగే సంఘ సభ్యుల ఐక్యతతో పెయింటింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, పెద్దలు మరియు కార్మికులు నూత న అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోపి శివకుమార్ గౌరవ అధ్యక్షులు గోపి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కొయ్యేడి నరసింహ,పడిగేం స్వామి,ప్రధాన కార్యదర్శి మాటూరు ఆంజనేయు లు,బిట్టు సుధాకర్ కోశాధికారి సి రుపంగి నాగరాజు,బర్రె పాండు స లహాదారులు చేగురు జంగయ్య బండారు దయాకర్,కోయడి రమే ష్,పాశం నరేష్ సహాయ కార్యద ర్శులు కరకర రమేష్,కస్తూరి కృష్ణ, షేక్ ఆసిఫ్ కార్యనిర్వహణ కార్య దర్శులు పాండే, మేకల మహేష్, ఫహీమ్ పెయింటర్స్ రాజు, అమ రేందర్,కృష్ణ,నరి, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి గొప్ప సేవ రక్తదానం: ఎన్ రామచందర్ రావు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే17 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్ శక్తి నగర్‌లో బ్లడ్ డోనర్ లైఫ్ సేవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మానవాళికి చేయగల అత్యున్నత సేవ అని తెలిపారు.మనం ఇచ్చే రక్తం తీవ్రమైన అనారోగ్య పరిస్థితులతో పోరాడుతున్న వారికి, ముఖ్యంగా తలసేమియా బాధిత చిన్నారులకు కొత్త ఆశ,బలం,ప్రాణదానం అందిస్తుందని పేర్కొన్నారు.నేటితరం యువత పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్,మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి, రాష్ట్ర,జిల్లా,డివిజన్ స్థాయి నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం:అదనపు కలెక్టర్ కిరణ్మయి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే17 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని తెలిపారు.విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని,తమ కలలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు.పదవ తరగతి అనంతరం ఎంచుకునే మార్గం భవిష్యత్తును నిర్ణయిస్తుందని,అందువల్ల తమకు ఇష్టమైన కోర్సులను ఎంచుకోవాలని,ఇతరుల అభిప్రాయాల వల్ల సందేహాలు,మొహమాటాలకు లోనుకాకూడదని తెలిపారు.అంకితభావంతో కృషి చేస్తే లక్ష్య సాధన సాధ్యమవుతుందని,అపజయాలను ఎదుర్కొన్నప్పుడు నిరుత్సాహపడకుండా పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగకుండా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.అప్పుడే గురువు స్థానానికి మరింత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీ.ఎం బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.సి టాపర్లు ముగ్గురు,ఇంటర్ టాపర్లు ఆరుగురు,క్రీడల్లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు తలా రూ.10,000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్.ఎస్.సి టాపర్లు:అమీనా (జెడ్.పి.హెచ్.ఎస్ కేశంపేట్),ఎం. నవ్యశ్రీ (జెడ్.పి.హెచ్.ఎస్ మైలార్దేవ్‌పల్లి),ఎస్. చరణ్ (జెడ్.పి.హెచ్.ఎస్ తొర్రూరు) ఇంటర్ టాపర్లు:శ్రీతిలయ (ఎంపీసీ,టిజిఎంఎస్ చేవెళ్ల),వి.గాయత్రి (ఎంపీసీ,టిజిఎంఎస్ చేవెళ్ల),పి.పూజ (బిపిసి,టిజిఎంఎస్ షాబాద్),అక్షర (సీఈసీ,ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరు),జి.శరణ్య (ఎం.పి.హెచ్.డబ్ల్యు,కేజీబీవీ కొందురు),కె. భార్గవి (ఎంఇసి,టిజిఎంఎస్ చేవెళ్ల) క్రీడా ప్రతిభావంతులు: ఎం.దివ్యశ్రీ (ఖోఖో,జె.డ్పి.హెచ్.ఎస్ చింతపట్ల),ఆర్.మీనాక్షి (హాకీ,విఎం హోమ్, సారూర్నగర్),నల్ల అశ్విత (రగ్బీ, జడ్.పి.హెచ్.ఎస్ కర్మంగాట్) అదేవిధంగా ఉల్లాస్ ఉత్తమ వాలంటీర్లకు తలా రూ.1,000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి సుశీందర్ రావు,అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత,ఎస్ఎస్ఏ సిబ్బంది, ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మండే ఎండలలో పబ్లిక్ కు చల్లని మజ్జిగ అందించి నగరవాసుల దాహార్తిని తీరుస్తున్న బిజెపి నాయకులు..
### జాతీయ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పెరిక సురేష్..

హైదరాబాద్ : మే 17;

బిజెపి సీనియర్ నాయకులు ఓబిసి మొర్చ కార్యవర్గ సభ్యులు పెరిక సురేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా హిమాయత్ నగర్ మెయిన్ రోడ్డులోని లిబర్టీ చౌరస్తాలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు, వృద్ధులు, బస్సు ప్రయాణికులు, పాదచారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మాధవి, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్,భాను ప్రసాద్, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. వేసవి తీవ్రతలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జాతీయ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పెరిక సురేష్ తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు ఎల్లప్పుడు కొనసాగుతాయని తెలిపారు. భగభగ మండే ఎండలో వాహనదారుల దాహాన్ని తీరుస్తున్న బిజెపి నాయకులు పెరిక సురేష్ సేవా కార్యక్రమాన్ని పబ్లిక్ అభినందించారు.





# “నా బూత్-నా బాధ్యత”

-ప్రతి అర్హుడైన ఓటరుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

-మాజీ మంత్రి కేటీఆర్

ఎల్.బి.నగర్, మే 17, తేహెల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్

“నా బూత్-నా బాధ్యత” అనే నినాదంతో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని హస్తినాపురం డివిజన్‌లో గల జి.ఎస్.ఆర్ హాల్‌లో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బి.ఎల్.ఏ ల శిక్షణ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర మాట్లాడుతూ, పార్టీ బలోపేతం మరియు ఓటరు జాబితా పరిరక్షణలో బి.ఎల్.ఏ ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. బి.ఎల్.ఏల ప్రధాన బాధ్యతల్లో భాగంగా ఓటరు జాబితాను పరిశీలించడం, కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టడం, తప్పులు మరియు డూప్లికేట్ పేర్లను గుర్తించడం, ఓటర్ల వివరాలను సరిచేయించేందుకు సహకరించడం, ఎన్నికల కమిషన్ నిర్వహించే ప్రత్యేక సర్వేలు మరియు రివిజన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రస్తుతం రాజకీయ పార్టీల్లో నిర్వహిస్తున్న బి.ఎల్.ఎ,శిక్షణ” అనేది బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలకు ఓటరు జాబితా నిర్వహణపై అవగాహన కల్పించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమమని తెలిపారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించి, ప్రతి అర్హుడైన ఓటరుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివ తలసాని శ్రీనివాస్ యాదవ్, సవిత ఇంద్రారెడ్డి,మహ్మద్ అలీ,ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్,దేశపతి శ్రీనివాస్,రాగిడి లక్ష్మా రెడ్డి,దేవిప్రసాద్, గోలి శ్రీనివాస్ రెడ్డి,పల్లె రవికుమార్ ఎల్.బి.నగర్ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, వివిధ విభాగాల కమిటీ మాజీ చైర్మన్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, పలు విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు మరియు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి: కేటీఆర్

తెహెల్కా హైదరాబాద్:

పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ బీ నగర్‌లో నిర్వహించిన ‘నా బూతు .. నా భవిష్యత్తు’ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రధాని మోదీ ‘బేటీ పడావో’.. బేటీ బచావో” అంటు న్నారన్నారు. కేవలం ఇది నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారి కేంద్రమంత్రి కుమారుడి మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని చెప్పారు. బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయకపోతే ఈ కేసు విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు చేసిన కొడుకుని తొమ్మిది రోజులు దాచి పెట్టారంటూ కేంద్రమంత్రి సంజయ్‌పై ఆయన నిప్పులు చెరిగారు. సంజయ్ లాంటి వ్యక్తి పదవిలో కొనసాగడం తెలంగాణకే కాదు. భారతదేశానికి కూడా అవమాన కరమన్నారు. కేంద్ర మంత్రి కొడుకు మైనర్ బాలికకు అన్యాయం చేశాడని విమర్శించారు. మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని స్వయాన కేంద్ర మంత్రి భయభ్రాంతులకు గురిచేశారని గుర్తు చేశారు. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్‌లో వేసి.. సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఇద్దరూ మీడియాలో వార్తలు రానీవ్వకుండా చేశారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి పదవి నుంచి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తన మీద అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఏ ఆడబిడ్డ చేయదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించి.. ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపించాలని కేంద్రానికి ఆయన స్పష్టం చేశారు. కేంద్రమంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలికకు తల్లి అండగా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నా.. ఆ తల్లిదండ్రులు వెనకడుగు వేయలేదని తెలిపారు. బాలిక తరపున పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగానికి ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా ఈ కేసులో చాలా గట్టిగా కొట్లాడారని గుర్తు చేశారు. బండి భగీరథ్ లొంగిపోయాడు, అరెస్టయ్యాడంటూ డ్రామా నడుస్తున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు.




## చప్పట్ల కార్యక్రమములో ఆరోగ్యమైన జీవితం:



మే 17, తేహెల్కాన్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆదివారం ప్రపంచ చప్పట్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కనకయ్య, నాయకులు గొట్టి పాముల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం 10 నిమిషాలు పాటు చప్పట్లు కొట్టిన జీవితాలు ఆరోగ్యవంతంగా ఉంటాయని వారు అన్నారు. గతంలో పూర్వీకులు ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపారని వారు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, మధు, ఆంజనేయులు, మంచన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక పెయింటర్స్ యూనియన్ అసోసియేషన్

-నూతన అధ్యక్షుడిగా గోపే శివకుమార్ ఎన్నిక



మే 17, తేహెల్కాన్యూస్

భువనగిరి పట్టణంలో ఆదివారం జరిగిన శ్రీ వినాయక పెయింటర్స్ యూనియన్ అసోసియేషన్ సమావేశంలో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా గోపే శివకుమార్ ను నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గోపే శివకుమార్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని పెయింటింగ్ షాప్ యజ మానులు స్థానిక పెయింటర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇతర రాష్ట్రాల వారికి పనులు అప్పగించకుండా ముందుగా భువనగిరి టౌన్కు చెందిన స్థానిక కార్మికులకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక కార్మికుల ఉపాధి పరిరక్షణ, వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం సంఘం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అలాగే సంఘ సభ్యుల ఐక్యతతో పెయింటింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు, పెద్దలు మరియు కార్మికులు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు :గోపి శివకుమార్ గౌరవ అధ్యక్షులు గోపి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొయ్యేడి నరసింహ, పడిగేం స్వామిప్రధాన కార్యదర్శి, మాటూరు ఆంజనేయులు, బిట్టు సుధాకర్ కోశాధికారి, సిరుపంగి నాగరాజు, బద్రె పాండు సలహాదారులుగా చేగురు జంగయ్య, బండారు దయాకర్, కోయడి రమేష్, పాశం నరేష్ సహాయ కార్యదర్శులుగా కరకర రమేష్, కస్తూరి కృష్ణ, షేక్ ఆసిఫ్ కార్యనిర్వహణ కార్యదర్శులుగా ఎన్నుకున్నారు పాండే, మేకల మహేష్, ఫహీమ్ పెయింటర్స్ : రాజు, అమరేందర్, కృష్ణ, నరి, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు

## నేడు కంచర్ల ఆధ్వర్యంలో మహా రైతు ధర్నా

-హాజరు కానున్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

మే 17, తేహెల్కాన్యూస్



రైతుల వద్ద కొనుగోలు మరియు ట్రాక్ షీట్ లో రైతుల వడ్లు కటింగ్ చేయ కుండా కొనుగోలు చేయాలనీ తరుగు పేరిట రైతు శ్రమను దోచు కుంటు రైతంగాన్ని అన్ని విధాలుగా ఇబ్బంది పెట్టాడా న్ని నిర సిస్తూ నేడు నల్గొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వ హించనున్నారు . ఈ మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరు కా నున్నారు .ఈ మహా ధర్నా కార్యక్రమానికి నల్గొండ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు నేతృత్వంలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశం..

-సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొ, కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి

మే 17, తేహెల్కాన్యూస్

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రభుత్వం నుండి అధికారికంగా కమిటీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమావేశంలో కమిటీ ధన్యవాదాలు తెలిపింది. అమరవీరుల జ్యోతి కింద ఉన్న ఆఫీస్లో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కార్యాలయం ఏర్పాటు చేసేలా కమిటీ లో నిర్ణయం. అమరవీరుల గుర్తింపు కోసం త్వరలో ఆల్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి వారి దగ్గర ప్రతిపాదనలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, 1969 ఉద్యమకారులు , ఉద్యోగ సంఘాలు, కళాకారుల జేఏసీ , సబ్బండ వర్గాల జేఏసీ, కుల సంఘాలు, న్యాయవాదులు జేఏసీ, వివిధ జిల్లాలో ఏర్పడిన ఉద్యమ సంఘాలు వారి నుండి ప్రతిపాదనలు తీసుకోవాలని నిర్ణయించారు. ఉద్యమకారుల కమిటీ జిల్లా పర్యటనలు చేసి విస్తృతంగా ప్రజల అభిప్రాయ సేకరణ చేయాలని నిర్ణయించింది.

**ఉద్యమకారులను గుర్తించడానికి నాలుగు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేసిన కమిటీ**



1.తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన వారిని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపాదన

2. ఉద్యమంలో గాయపడిన వారికి రెండవ కేటగిరిగా తీసుకోవాలని ప్రతిపాదన

3. తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లినవారు ,అరెస్టులు అయిన వారు ,తెలంగాణ ఉద్యమ కేసులు అయిన వారు మూడవ కేటగిరి గా తీసుకోవాలని ప్రతిపాదన..

4. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి క్షేత్రస్థాయిలో ఉద్యమం చేసిన వారిని నాలుగవ కేటగిరి గా తీసుకోవాలని ప్రతిపాదించారు. నాలుగవ కేటగిరి గుర్తించడానికి వారు ఉద్యమంలో చేసిన పేపర్ కటింగ్స్ చూడాలని ప్రతిపాదన

తెలంగాణ ఉద్యమంలో పౌరసమాజంలో ఉండి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన వారి నుండి ప్రతిపాదనలు తీసుకోవాలని 1969,1972, 1996



ఉద్యమకారులతో సమావేశమై ప్రతిపాదనలు తీసుకోవాలని నిర్ణయించారు. తెలంగాణ ఉద్యమస్థిత్వాన్ని కాపాడేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేసిందని రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరుగుతుందని తెలిపిన కమిటీ తెలిపింది. గత ప్రభుత్వంలో కొంత మందికి మాత్రమే సహాయం అందించారని.. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. ఉద్యమకారుల కమిటీ ప్రతిపాదించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ నుండి రాగానే కమిటీ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపి కమిటీ ప్రతిపాదించిన అంశాలపై ముఖ్యమంత్రి తో చర్చించాలని కమిటీ నిర్ణయించింది.

# బండి భగీరథ్ కేసులో హైకోర్టు జడ్జిపై ట్రోలింగ్.. కేసు నమోదు

మే 17, తేహెల్కాన్యూస్

పోక్సో కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ అరెస్టయ్యారు. అతడికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే మహిళాజడ్జి జస్టిస్ మాధవీ దేవిపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై చార్మినార్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి.. చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. దీంతో అతడు ముందస్తు బెయిల్, అరెస్ట్ నుంచి రక్షణ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. వీటిని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ..అయితే ఈ కేసు విచారణలో బండి భగీరథ్‌కి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే.. జస్టిస్ మాధవీ దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఈ అంశాలను మహిళా జడ్జి



జస్టిస్ మాధవీ దేవి స్వయంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. దీని వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం ఏర్పడుతుందని హైకోర్టు రిజిస్ట్రార్ వ్యాఖ్యానించారు. మహిళా జడ్జి జస్టిస్ మాధవీ దేవిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో చేసిన విమర్శలను ఆధారాలతో సహా చార్మినార్ పోలీసులకు హైకోర్టు రిజిస్ట్రార్ అందజేసి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మరోవైపు బండి భగీరథ్ పోక్సో కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫొటోలు, వీడియోలు వైరల్ చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కొన్ని సోషల్ మీడియా చానళ్లు.. బాధిత కుటుంబ వివరాలన బహిర్గతమయ్యేలా.. ఫొటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బహిర్గతం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించారు. ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి అందుకు సంబంధించిన యూఆర్‌ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదని పోలీసులు హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

-కొండమడుగు నర్సింహ్మా జిల్లా ప్రధాన కార్యదర్శి

మే 17, తేహెల్కాన్యూస్

మే 18,19 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన విజ్ఞప్తి చేశారుం జిల్లా రెండవ మహాసభలు మోత్కూరు పట్టణంలో పట్టణంలో 2022 నవంబర్ 26,27 తేదీలలో నిర్వహించామని తెలిపారు. గత మూడున్నర సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వాలని, జిల్లాల కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చౌటుప్పల్ మండలంలో మల్కాపురం, తూప్రాన్ పేట, సింగరాయ చెరువు, చిన్న కొండూరు నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంత భూములకు సంబంధించిన రైతుల సమస్యలపై, పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, మెహన్ నగర్ గ్రామాలలోని భూములు, భువనగిరి మండలం లోని హమ్మాపురం, మోటకొండూరు మండలంలోని వర్టూరు, గుండాల మండలం కేంద్రంలోని భూములను పేదలు సాగు చేసుకుంటున్న వాటికి పట్టాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించి మాటూరు గ్రామంలో పేదలకు పట్టాలు కూడా ఇప్పించామని తెలిపారు. జిల్లాలో చౌటుప్పల్, బీబీనగర్, పోచంపల్లి, భువనగిరి, బొమ్మలరామారం మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని ఉద్యమాలు కొనసాగించినామని తెలిపారు. మరోపక్క బస్వాపురం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులు, ఇల్లు కొల్పోపోతున్న పేదలకు, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆ భూముల మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల కూడా నష్టపరిహారం ఇవ్వాలని పోరాటాలు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తెచ్చి కూలీలకు రెండు పూటల తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టం తెచ్చి ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని ఆ కుట్రలకు వ్యతిరేకంగా




మూడు సంవత్సరాల కాలంలో అనేక ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, విద్యా, వైద్యం, ఉపాధి ప్రభుత్వం బాధ్యత తీసుకొని కల్పించాలని, పాలకులు ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, దళిత, గిరిజన వాడలు, కూలీ పేటలు అభివృద్ధి చేయాలని అనేక కార్య కమాలు పోరాటాలు నిర్వహించామని ఈ మూడున్నర సంవత్స రాలలో నిర్వహించిన పోరాటాలను, ఉద్యమాలను సమీక్షించు కోవడానికి, పోరాటాలు రూపొందించు కోవడానికి ఈ రెండు రోజులపాటు రామన్న పేటలో నిర్వహిస్తున్న మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. రేపు 18 తేదీ సాయంత్రం 5 గంటలకు రామన్నపేట మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి, వెంకట్, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు యండి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిల్లా నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని, 19వ తేదీన నిర్వహించే ప్రతినిధుల మహాసభకు జిల్లా నలుమూలల నుండి 250 మంది ప్రతినిధులు పాల్గొంటారని ఈ మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని వివిధ ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు కూడా మహాసభలలో పాల్గొని తమ సందేశాలను ఇవ్వను న్నారని నర్సింహ తెలిపారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ, అనేక కూలీ, భూమి ఉద్యమాలు నిర్వహించిన ప్రాంతము, కవులు, కళాకారులకు జానపద కళారూపాలకు కేంద్రమైన రామన్నపేటలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో ప్రతినిధులు ఈ సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.


## బంగారం ధరలు

manepally
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,56,930 | 10gms |
| 22 kt | ₹ | 1,43,850 | 10gms |
| SILVER | ₹ | 2,90,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


# దివ్యాంగుడికి స్కూటీ అందజేసిన ఎమ్మెల్యే



మే 17, తేహెల్కాన్యూస్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని ప్రజా భవన్ లో ఆదివారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు సతీష్ రెడ్డి కి ప్రభుత్వం తరపున స్కూటీ ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు అంజిరెడ్డి, ఎర్రోళ్ల రాజయ్య, ఎల్లారెడ్డి, చింతలపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్, పెండింగ్ కేసుల బాధితుల ఐక్య వేదిక సమావేశం




మే 17, తేహెల్కాన్యూస్

రామగుండం ఏరియాలో సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల డిపెండెంట్లు తమ హక్కుల సాధన కోసం పోరాట దిశగా కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి లక్క శ్రావణ్ గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఒకప్పుడు సింగరేణి కార్మికులు చీకటిలో కష్టపడి పని చేసి తెలంగాణకు వెలుగునిచ్చారని, అలాంటి కార్మికుల పిల్లలకు నేడు న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణకు సింగరేణి గుండెకాయ అని నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, కార్మికుల వారసుల సమస్యలను మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మారుపేర్ల సవరణ హామీ అమలు కాలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని భూపాలపల్లి సభ సాక్షిగా ఇచ్చినా, గెలిచి రెండున్నర సంవత్సరాలు గడిచినా సమస్యకు పరిష్కారం దొరకలేదని విమర్శించారు.ఈ సమావేశానికి అన్ని యూనియన్ సంఘాల నాయకులు పాలుగొని తమ మద్దత్తు తెలిపారు.11 ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో కార్మికుల డిపెండెంట్లు హాజరై పోరాటానికి సంఘీభావం తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణిలో ఉన్నటువంటి ఐదు జాతీయ కార్మిక సంఘాలు మా సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి, బాధితుల తరపున సమిష్టిగా పోరాటం చేయాలని మనవి చేస్తున్నాము. అదేవిధంగా కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు అందరూ మా సమస్యపై అసెంబ్లీలో మాట్లాడినప్పటికీ, అది మాటలకే పరిమితం కాకుండా ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ద్వారా సింగరేణి అధికారులను పిలిపించి సమస్యను సమగ్రంగా చర్చించాలని కోరుతున్నాము. డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన జీఓ విడుదల చేసి సింగరేణి మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 11 ఏరియా మారుపేర్ల బాధితులు విజిలెన్స్ పెండింగ్ కేసులో బాధితులు మెడికల్ బోర్డు బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయం

- అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే,

మే 17, తేహల్కాన్యూస్

సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయమని అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజి వాకడే అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఘనంగా నిర్వహించబడుతున్న ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ విద్యా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజి వాకడే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం అత్యంత గొప్పదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు.పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షించారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, ఒకప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపిన తల్లిదండ్రులు, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక



రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమానికి నంది శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆర్డీఓ మహేశ్వర్, విద్యాశాఖ ఏడి మాధవి, సెక్టోరల్ అధికారులు మిల్కురి శ్రీనివాస్ , అశోక్ రెడ్డి, దాసి శ్రీనివాస్, ఉమారాణి, మహేందర్, రవీందర్, డిసిఇబి కార్యదర్శి భగవంతయ్య, ఎంఈఓ లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి

-ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

-విద్యా వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

మే 17, తేహల్కాన్యూస్

ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఆదివారం ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రిన్నోవేషన్ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా రిన్నోవేట్ చేసి కలెక్టర్ ఆధ్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలిగత ఏడాదితో పోల్చితే ప్రస్తుత



విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని అక్కడితో సంతృప్తి చెందకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సుల్లో చేరి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా ఎదగాలని ఆకాంక్షించారు. పెద్దపల్లి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన గణనీయంగా మెరుగు పడిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 10వ తరగతి, ఇంటర్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ.10 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో మంత్రి అడ్లూరి సుడిగాలి పర్యటన

-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

మే 17, తేహల్కాన్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఎండని సైతం లెక్కచేయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుగ్గారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. బుగ్గారం మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా చిన్నాపూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గ్రామంలో



మహిళా సంఘాల కొరకు ఇప్పటికే వివో భవనానికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. బుగ్గారం మండల కేంద్రంలోని సాంబశివుని ఆలయం వద్ద రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వచ్చే శివరాత్రి లోపు కళ్యాణ మండప పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. బుగ్గారం జిల్లా పరిషత్ పాఠశాలలో రూ 20 లక్షలతో చేపట్టిన గ్రంథాలయ నూతన భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. "యశ్వంత రావు పేట" గ్రామంలో రూ. 37.45 లక్షలతో యశ్వంతరావుపేట పెద్ద చెరువు నుండి బొల్లి చెరువు ప్రాజెక్టు వెలుగొండ వరకు సాగునీటి కాలువ అత్యవసర పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. యశ్వంతరావు పేట ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. బుగ్గారం మండలం శేకల్ల గ్రామంలో రూ 16.10 లక్షలతో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, రూ. 10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుడికి స్కూటీ అందజేసిన ఎమ్మెల్యే



మే 17, తేహల్కాన్యూస్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని ప్రజా భవన్ లో ఆదివారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు సతీష్ రెడ్డి కి ప్రభుత్వం తరపున స్కూటీ ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు అంజిరెడ్డి, ఎర్రోళ్ల రాజయ్య, ఎల్లారెడ్డి, చింతలపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్, పెండింగ్



మే 17, తేహల్కాన్యూస్

రామగుండం ఏరియాలో సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల డిపెండెంట్లు తమ హక్కుల సాధన కోసం పోరాట దిశగా కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి లక్క శ్రావణ్ గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఒకప్పుడు సింగరేణి కార్మికులు చీకటిలో కష్టపడి పని చేసి తెలంగాణకు వెలుగునిచ్చారని, అలాంటి కార్మికుల పిల్లలకు నేడు న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణకు సింగరేణి గుండెకాయ అని నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, కార్మికుల వారసుల సమస్యలను మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మారుపేర్ల సవరణ హామీ అమలు కాలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని భూపాలపల్లి సభ సాక్షిగా ఇచ్చినా, గెలిచి రెండున్నర సంవత్సరాలు గడిచినా సమస్యకు పరిష్కారం దొరకలేదని విమర్శించారు.ఈ సమావేశానికి అన్ని యూనియన్ సంఘాల నాయకులు పాలుగొని తమ మద్దత్తు తెలిపారు.11 ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో కార్మికుల డిపెండెంట్లు హాజరై పోరాటానికి సంఘీభావం తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణిలో ఉన్నటువంటి ఐదు జాతీయ కార్మిక సంఘాలు మా సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి, బాధితుల తరపున సమిష్టిగా పోరాటం చేయాలని మనవి చేస్తున్నాము. అదేవిధంగా కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు అందరూ మా సమస్యపై అసెంబ్లీలో మాట్లాడినప్పటికీ, అది మాటలకే పరిమితం కాకుండా ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ద్వారా సింగరేణి అధికారులను పిలిపించి సమస్యను సమగ్రంగా చర్చించాలని కోరుతున్నాము. డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన జీఓ విడుదల చేసి సింగరేణి మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 11 ఏరియా మారుపేర్ల బాధితులు విజిలెన్స్ పెండింగ్ కేసులో బాధితులు మెడికల్ బోర్డు బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న గోశాలకు 65 ట్రాక్టర్ల ఎండు గడ్డి విరాళం

-ఐదేళ్లుగా నిరంతర సేవ అందిస్తున్న రైతులు

మే 17, తేహల్కాన్యూస్

వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం తిప్పాపురం గోశాలకు రైతులు భారీగా ఎండు గడ్డిని విరాళంగా అందజేశారు. పెద్దపెల్లి జిల్లా కనుకుల, మారుతినగర్, రామునిపల్లి, తొగర్రాయి ప్రాంతాలకు చెందిన జానకిరామ్ ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు ఈసారి 65 ట్రాక్టర్ల ఎండు గడ్డిని గోశాలకు అందించి తమ భక్తిని చాటుకున్నారు.గత ఐదేళ్లుగా



ఈ రైతులు గోశాలకు నిరంతరంగా సేవలు అందిస్తున్నారు.మొదట పది ట్రాక్టర్లతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం, గత సంవత్సరం నలభై ఐదు ట్రాక్టర్లు ఈ ఏడాది 65 ట్రాక్టర్ల ఎండు గడ్డిని విరాళంగా అందజేశారు. రైతులు ఈ విరాళాన్ని దేవస్థానం డీఈఓ భాస్కర శర్మ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు రైతులకు స్వామివారి దర్శనం కల్పించి, అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ గోశాలకు ఎండు గడ్డి, పచ్చగడ్డి, కూరగాయలు, పండ్లు, ఫలాలు తీసుకొచ్చి గోవులకు ఆహారం అందిస్తున్న భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గోసేవ ఎంతో పుణ్యప్రదమైందని, గోవులకు ఆహారం పెట్టడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. గోశాలకు సేవ చేయాలనుకునే భక్తులు నేరుగా గోశాలకు వచ్చి తమ వంతు సహాయం అందించవచ్చని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, గోశాల పర్యవేక్షకులు విజయ్, గోశాల జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి, ఆలయ ఉద్యోగులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజినెస్

### వెండి దిగుమతులపై తక్షణ ఆంక్షలు.. 'ఫ్రీ' నుంచి 'రిస్ట్రిక్టెడ్' కేటగిరీలోకి మార్పు!




న్యూఢిల్లీ: దేశంలోకి విపరీతంగా పెరుగుతున్న వెండి (రాఅగ్రీజవతీ) ఇన్‌ఫ్లోను నియంత్రించడానికి, పెరుగుతున్న వాణిజ్య లోటును అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. వెండి దిగుమతులకు సంబంధించి అంతకుముందు ఉన్న సరళీకృత విధానాన్ని మారుస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తాజా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది. తాజా నోటిఫికేషన్ ప్రకారం.. దేశంలోకి వెండి బార్స్ , అన్‌రాట్ సిల్వర్ (ముడి వెండి)సిల్వర్ పౌడర్‌తో కూడిన సెమీ-మాన్యుఫాక్చర్డ్ వెండి దిగుమతులను 'ఫ్రీ' (ఉచిత/ఎలాంటి అనుమతులు అవసరం లేని) కేటగిరీ నుంచి 'రిస్ట్రిక్టెడ్' (పరిమిత) కేటగిరీలోకి మార్చారు. దీని అర్థం ఇకపై విదేశాల నుంచి భారతదేశంలోకి వెండిని పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవాలంటే వ్యాపారులు లేదా సంస్థలు కచ్చితంగా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి లేదా లైసెన్స్ పొందడం విధిగా మారింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో, ఎంపిక చేసిన కొన్ని రకాల వెండి కడ్డీల దిగుమతులపై తక్షణ ఆంక్షలు విధించినట్లు డీజీఎఫ్‌టీ జారీ చేసిన సదరు నోటిఫికేషన్‌లో పేర్కొంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకటించిన సవరించిన దిగుమతి విధానం ప్రకారం, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన వెండి కడ్డీలను 'స్వేచ్ఛా దిగుమతి' వర్గం నుంచి 'నియంత్రిత' వర్గానికి మార్చారు. నిర్దేశించిన అనేక ఇతర వెండి కడ్డీల వర్గాలను కూడా నియంత్రిత దిగుమతుల పరిధిలోకి తీసుకువచ్చారు. దేశంలోకి వెండి దిగుమతులపై పర్యవేక్షణను కఠినతరం చేయడం, నియంత్రణను మెరుగుపరచడం ఈ చర్య యొక్క లక్ష్యంగా చెబుతున్నారు. నిన్న, కేంద్రం విలువైన లోహాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచిన సంగతి తెలిసిందే.

# ప్రపంచంలో అతిపెద్ద ఏఐ టెక్ కంపెనీగా టీసీఎస్

న్యూఢిల్లీ: ప్రపంచంలో అతిపెద్ద ఏఐ ఆధారిత టెక్నాలజీ సేవల కంపెనీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు టీసీఎస్ సీఈఓ, ఎండీ కే కృతివాసన్ తెలిపారు. తమ టాప్ 139 క్లయింట్లలో ఇప్పటికే 130 మంది తమ ఏఐ సేవల భాగస్వామిగా టీసీఎస్‌ను ఎంచుకున్నారని 2025-26 ఆర్థిక సంవత్సర నివేదికలో పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరాన్ని (2025-26) ఎంటర్‌ప్రైస్ ఏఐ సేవల పరివర్తన కాలంగా ఆయన అభివర్ణించారు. ఈ సాంకేతిక మార్పుకు అనుగుణంగా తమ సిబ్బందికి ఏఐ వంటి ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్థలో 2.70 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఏఐ నైపుణ్యాలను కలిగి ఉన్నారని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఏఐ నైపుణ్యం కలిగిన సిబ్బంది మూడింతలయ్యారని వార్షిక నివేదికలో కృతివాసన్ ప్రస్తావించారు. కృత్రిమ మేధ(ఏఐ) కేవలం సాంకేతిక కాదని ప్రపంచవ్యాప్తంగా సంస్థలకు మేధో మౌలిక వసతిగా మారుతోందని దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. టీసీఎస్ 'హ్యూమన్ ప్లస్ ఏఐ' ఆపరేటింగ్ మోడల్‌ను విస్తరిస్తున్నదని, ఏఐ సేవల ద్వారా 230 కోట్ల డాలర్లు.. క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సేవల ద్వారా 1,150 కోట్ల డాలర్ల వార్షిక ఆదాయాన్ని సాధించిందని కంపెనీ 2025-26 ఆర్థిక సంవత్సర నివేదిక ద్వారా వాటాదారులకు తెలిపారు. సంస్థల పెట్టుబడులు, సరఫరా వ్యవస్థ నిర్వహణ, రిస్క్ మేనేజ్‌మెంట్, సంబంధిత వర్గాలకు సేవలందించే తీరును ఏఐ సమూలంగా ప్రభావితం చేయనుందన్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ అత్యంత భద్రమైన, చురుకైన, చట్టబద్ధమైన ఏఐ మౌలిక వసతిని ఏర్పాటు చేయాలనుకుంటోందన్నారు. ఏజెంటిక్ ఏఐ పరిష్కారాలందించే ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇండస్ట్రీల అవసరాలకు అనుగుణమైన ఏఐ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. కృతివాసన్‌కు రూ.28 కోట్ల పారితోషికం: టీసీఎస్ సారథిగా కృతివాసన్ గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.28 కోట్ల పారితోషికం అందుకున్నారు. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2024-25) తో పోలిస్తే ఆయన ప్యాకేజీ 6.3 శాతం పెరిగింది. టీసీఎస్ చైర్మన్‌గా చంద్రశేఖరన్ మాత్రం కంపెనీ నుంచి ఎలాంటి కమీషన్ తీసుకోలేదు. పూర్తి ఏడాది కాలానికి సిట్టింగ్ ఫీజు కింద ఆయనకు కేవలం రూ.4.2 లక్షలు లభించాయి. భారత్‌లో సెమీకండక్టర్ల (చిప్) తయారీ కోసం టాటా ఎలక్ట్రానిక్స్ నెదర్లాండ్స్‌కు చెందిన చిప్ యంత్రాల దిగ్గజం ఏఎస్ఎంఎల్‌తో చేతులు కలిపింది. ప్రధాని మోదీ నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా ఈ భాగస్వామ్యం కుదిరింది. ఇందులో భాగంగా గుజరాత్‌లోని ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్ చిప్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఏఎస్ఎంఎల్ సహకరించనుంది.




## స్పోర్ట్స్

# పంజాబ్ కింగ్స్‌కు మరో ఓటమి..

## ప్లే ఆఫ్స్‌కు ఆర్సీబీ

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదరగొడుతోంది. అద్భుతమైన ప్రదర్శనలతో ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. 223 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్.. పూర్తిగా తడబడింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. శశాంక్ సింగ్(56) హాఫ్ సెంచరీ చేసినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. కూపర్ కనోలీ(37), సూర్యాంశ్(35), స్టోయినిస్(37), అజ్మతుల్లా(14) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ప్రియాంశ్ ఆర్య(0), ప్రభ్‌సిమ్రన్ సింగ్(2), శ్రేయస్ అయ్యర్(1) తీవ్రంగా విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 3, భువనేశ్వర్ కుమార్ 2, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, షెఫర్డ్ తలొక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఆర్సీబీ 18 పాయింట్లతో ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. మరోవైపు పంజాబ్ కింగ్స్‌కు ఇది వరుసగా ఆరో ఓటమి కావడం గమనార్హం. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(58; 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలు), వెంకటేశ్ అయ్యర్(73లి; 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సలు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. బెథెల్(11) మరోసారి విఫలమయ్యాడు. దేవదత్ పడిక్కల్(45; 25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలు), టిమ్ డేవిడ్(28; 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) క్రీజులో ఉన్నంత సేపు దూకుడుగా ఆడారు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 2, అర్ష్‌దీప్ సింగ్, చాహల్ తలొక వికెట్ పడగొట్టారు.




## ప్రేక్షకులు లేకుండా ఐపీఎల్ నిర్వహించండి..

### కేంద్రానికి సీటీఐ ఛైర్మన్ లేఖ

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 కీలక దశకు చేరుకుంది. మే 24తో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి. ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం పోటీ రసవత్తరంగా మారుతోన్న సమయంలో.. ఐపీఎల్ అభిమానులకు ఓ షాకింగ్ న్యూస్ వచ్చింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లను ప్రేక్షకులు లేకుండా కొన్ని వేదికల్లోనే నిర్వహించాలని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ(సీటీఐ) ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు లేఖ రాశారు. పశ్చిమాసియా సంక్షోభం దృష్ట్యా ఇంధన కొరత ఏర్పడ్డ కారణంగా చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. 'మిగిలిన ఐపీఎల్ మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ రూపొందించాలి. కొన్ని స్టేడియాల్లోనే మ్యాచ్‌లను నిర్వహించాలి. దీనివల్ల లక్షల లీటర్ల పెట్రోల్, డీజిల్ ఆదా అవుతాయి. జట్ల నిరంతర రాకపోకల వల్ల విమాన ఇంధన(ఏటీఎఫ్) నిల్వలపై పడే భారాన్ని కూడా తగ్గించే అవకాశం ఉంటుంది' అని గోయల్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2026లో మే 16 వరకు 60 మ్యాచ్‌లు జరిగాయి. లీగ్ స్టేజ్‌లో మరో 10 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. తర్వాత నాలుగు ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లు జరుగుతాయి. మే 26న తొలి క్వాలిఫయర్‌కు ధర్మశాల ఆతిథ్యమివ్వనుంది. ఎలిమినేటర్(మే 27), క్వాలిఫయర్-2 మ్యాచ్(మే 29) ఛండీగడ్‌లో జరగనున్నాయి. మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం ఫైనల్ మ్యాచ్‌కు వేదిక కానుంది.




## విరాట్ కోహ్లీ అరుదైన రికార్డు



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతోన్న కీలక పోరులో కోహ్లీ ఐపీఎల్ చరిత్రలోనే ఎవరూ అందుకోని ఘనతను సాధించాడు. ఒకే ఫ్రాంచైజీ తరపున ఓపెనర్‌గా 5,500 పరుగులకు పైగా చేసిన ఒకే ఒక్క బ్యాటర్‌గా విరాట్ చరిత్ర సృష్టించాడు.

పంజాబ్‌తో మ్యాచ్‌కు ముందు విరాట్ ఈ ఫీట్ అందుకోవడానికి కేవలం 7 పరుగుల దూరంలో నిలిచాడు. ధర్మశాలలో జరుగుతోన్న మ్యాచ్‌లో అజ్మతుల్లా బౌలింగ్‌లో సిక్సర్ బాది.. ఈ అరుదైన ఫీట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఓపెనర్‌గా 5,500కు పైగా పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో శిఖర్ ధావన్, డేవిడ్ వార్నర్ ఉన్నారు. కానీ వారిద్దరూ పలు ఫ్రాంచైజీల తరపున ఈ ఘనత సాధించారు. కోహ్లీ మాత్రం ఆర్సీబీ తరపునే ఈ మైలురాయిని చేరుకోవడం విశేషం.

**మరో రికార్డు..**

పంజాబ్ కింగ్స్‌తో జరుగుతోన్న మ్యాచులో కోహ్లీ మరో రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో విరాట్ 500కి పైగా పరుగులు చేశాడు. దీంతో 9 ఐపీఎల్ సీజన్లలోనూ 500 ప్లస్ పరుగులు చేసిన బ్యాటర్‌గా ఘనత సాధించాడు. డేవిడ్ వార్నర్ 7, కేఎల్ రాహుల్ 7, శిఖర్ ధావన్ 5 సీజన్లలో ఈ ఘనత సాధించి కోహ్లీ తరువాతి స్థానాల్లో నిలిచారు.

# మెగా158 కోసం చిరంజీవి హార్డ్ వర్క్...

-బాబీ దర్శకత్వంలో తన 158వ సినిమాకు సిద్ధమవుతున్న చిరంజీవి
-జిమ్‌లో తీవ్రంగా కసరత్తులు చేస్తున్న వీడియోను పంచుకున్న మెగాస్టార్
మే 21న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం
-ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర చిత్రంలో నటిస్తున్న చిరు
-చిరంజీవి డెడికేషన్‌పై అభిమానుల ప్రశంసలు



మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులోనూ తన ఉత్సాహం, ఎనర్జీతో యువ హీరోలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం 'విశ్వంభర' వంటి భారీ సినిమాలో నటిస్తూనే, తన తదుపరి చిత్రం కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకోగా, అది వైరల్ అవుతోంది. దర్శకుడు బాబీతో తన 158వ సినిమా చేస్తున్నట్లు చిరంజీవి ప్రకటించారు. మే 21న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తన ట్వీట్‌లో, "ప్రతిరోజూ పరిధులు దాటి పనిచేయడానికి దొరికే మరో అవకాశం. నా ప్రియమైన బాబీతో మరో గుర్తుండిపోయే ప్రయాణం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని పేర్కొన్నారు. ఈ వీడియోలో చిరంజీవి తీవ్రంగా చెమటోడుస్తూ కసరత్తులు చేయడం ఆయన డెడికేషన్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి చవీవస్తు158 అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ వచ్చిన సంగతి తెలిసిందే. దాంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగానే మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆయన స్పీడ్ కు నిదర్శనమని అభిమానులు అంటున్నారు. ప్రస్తుతం ఈ వర్కౌట్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ, మెగాస్టార్ డెడికేషన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది.

# రేపటి నుంచే 'పెద్ది' పోరాటం... ముంబైలో ట్రైలర్ టేకోవర్ కు అంతా రెడీ!



రేపు ముంబైలో 'పెద్ది' ట్రైలర్ విడుదల
రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా బుచ్చిబాబు దర్శకత్వం
జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా సినిమా రిలీజ్
ట్రైలర్‌కు ముందు జగపతి బాబు క్యారెక్టర్ గ్లింప్స్ విడుదల
ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పాన్-ఇండియా చిత్రం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ రేపటి నుంచి ఫుల్ స్పీడ్ లో కొనసాగనున్నాయి. ఈ చిత్రం ట్రైలర్‌ను మే 18న ముంబైలో ఒక గ్రాండ్ ఈవెంట్ లో విడుదల చేసేందుకు సర్వం సిద్ధమైంది. "అతడి పోరాటం రేపటి నుంచి మొదలు" అనే క్యాప్షన్‌తో పెద్ది టీమ్ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. "పెద్ది ట్రైలర్ టేకోవర్" పేరుతో ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో మే 18న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ ఈవెంట్ జరగనుంది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ను అభిమానులు, మీడియా సమక్షంలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా, విజయనగరం నేపథ్యంలో సాగే ఒక గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ట్రైలర్ విడుదలకు ముందు ప్రమోషన్స్‌ను వేగవంతం చేసిన మేకర్స్, మే 17న నటుడు జగపతి బాబు పాత్రకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసి క్యూరియాసిటీని పెంచారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రై రై రా రా' పాటలు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తుండగా, ఓవర్సీస్‌లో ప్రీ-సేల్స్ కూడా భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 4న తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# 'పెద్ది' కథకు ఇన్‌స్పిరేషన్ ఎవరో చెప్పేసిన బుచ్చిబాబు

తమ గ్రామంలోని పెద్దిరాజు అనే యువకుడే సినిమాకు స్ఫూర్తి
అతడికి క్రికెట్, బాస్కెట్‌బాల్‌లో మంచి ప్రతిభ
అతడిలో సినిమా క్యారెక్టర్ కనిపించేదన్న బుచ్చిబాబు



నిజ జీవిత కథల ఆధారంగా సినిమాలు రావడం కొత్తేమీ కాదు. రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా వెనుక ఉన్న అసలు కథను దర్శకుడు బుచ్చిబాబు సనా తాజాగా వెల్లడించారు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రకు తన ఊర్లోని ఓ యువకుడే స్ఫూర్తి అని చెప్పారు. తమ గ్రామంలోని పెద్దిరాజు అనే యువకుడిని ఆధారంగా చేసుకుని ఈ పాత్రను డిజైన్ చేసినట్లు బుచ్చిబాబు వెల్లడించారు. ఆ యువకుడు రోజువారీ కూలీగా పని చేసేవాడని, అతనికి క్రికెట్, బాస్కెట్‌బాల్ ఆటల్లో మంచి ప్రతిభ ఉండేదని తెలిపారు. స్థానికులు అతనికి డబ్బులు ఇచ్చి మరీ తమవైపు ఆడించుకునేవారని వివరించారు. అతన్ని చూసినప్పుడల్లా మంచి సినిమా క్యారెక్టర్ కనిపిస్తుండేదని బుచ్చిబాబు తెలిపారు. ఆ ఆలోచనే 'పెద్ది' సినిమాకు పునాదిగా మారిందని చెప్పారు. దర్శకుడు సుకుమార్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఓ గుడిలో, హైదరాబాద్ ఓఆర్ఆర్ రోడ్డుపై కూర్చుని ఈ స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు వివరించారు. రామ్ చరణ్ ఎలాంటి మార్పులు చెప్పకుండా ఈ కథను ఒప్పుకోవాలని దేవుణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. అలాగే జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో రామ్ చరణ్ ఒక బెల్లం ఫ్యాక్టరీలో పనిచేసే యువకుడిగా కనిపిస్తారని బుచ్చిబాబు వెల్లడించారు. చరణ్ నటనపై పూర్తి నమ్మకంతో ఉన్నానని, భవిష్యత్తులో ఇంత శక్తిమంతమైన పాత్రను తాను రాయలేనని అన్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# విజయ్ నాకు సమవుజ్జీ కాదు.. రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు

కమల్ సీఎం అయితే అసూయపడతా
స్టాలిన్ నాకు మంచి మిత్రుడు
పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని
రాజకీయాలతో సంబంధం లేదు



తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

# నడిరోడ్డుపై పావలా శ్యామల.. అండగా నిలిచిన నిర్మాత దిల్ రాజు

అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సీనియర్ నటి పావలా శ్యామల
డబ్బుల్లేవని ఆసుపత్రి నిరాకరణ, నడిరోడ్డుపై వదిలేసిన క్యాబ్ డ్రైవర్
విషయం తెలిసి వెంటనే స్పందించిన నిర్మాత దిల్ రాజు
శ్యామల పూర్తి వైద్య ఖర్చులను తానే భరిస్తానని ప్రకటన
దిల్ రాజుకు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపిన పావలా శ్యామల



తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ నడిరోడ్డుపై నిస్సహాయ స్థితిలో కనిపించిన సీనియర్ నటి పావలా శ్యామలను ఆదుకునేందుకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు ముందుకు వచ్చారు. ఆమె దయనీయ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన తక్షణమే స్పందించి ఆమె పూర్తి వైద్య బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఒకప్పుడు తన నటనతో తెలుగు ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల ప్రస్తుతం వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత రాత్రి చికిత్స కోసం కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా డబ్బు లేదనే కారణంతో యాజమాన్యం చేర్చుకోవడానికి నిరాకరించింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న శ్యామల, ఆమె కుమార్తెను క్యాబ్ డ్రైవర్ నడిరోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆర్కే ఫౌండేషన్ సహాయంతో ఆమెను ఆదుకున్నారు. పావలా శ్యామల దీనస్థితికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం దిల్ రాజు దృష్టికి వెళ్లింది. వెంటనే చలించిపోయిన ఆయన, తన బృందాన్ని అప్రమత్తం చేశారు. పావలా శ్యామల ప్రస్తుతం కూకట్‌పల్లిలోని ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని, స్వయంగా ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యుల వివరాల ప్రకారం పావలా శ్యామల పిత్తాశయం (గాల్‌బ్లాడర్) సమస్యతో పాటు, అధిక క్రియాటినిన్ స్థాయిలు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆమెకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. "శ్యామలకు అత్యుత్తమ వైద్యం అందించండి. ఖర్చుల గురించి ఆందోళన అవసరం లేదు. పూర్తి బాధ్యత నేను తీసుకుంటాను. నా మేనేజర్లు మీతో టచ్‌లో ఉంటారు" అని దిల్ రాజు వైద్యులకు భరోసా ఇచ్చారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com